# ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత

తలుపుల, జూలై 13, ప్రభాతవార్త:

ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసగించడం తప్ప చేసిందేమీ లేదని, దీంతో ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని వైయస్సార్ పార్టీ నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్ నందు వైయస్సార్ పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశం మండల కన్వీనర్ ఫయాజ్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం వైయస్సార్ పార్టీ పరిశీలకులు రమేష్ రెడ్డి, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త మగ్బుల్ అహమ్మద్, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ, రీ కాల్ మానిఫెస్టో అంశంపై ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు.

చంద్రబాబు తన స్వార్థం కోసం తప్ప ప్రజలను, రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మేము అది చేసాం, ఇది చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసింది ఏం లేదన్నారు. మీరు ఏమి హామీలు అమలు చేశారు ప్రజలకు బహిరంగంగా చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు వైయస్సార్ పార్టీ ఇంటింటికి వెళ్లి ప్రజలకు చేసిన మోసాలను వివరించాలని తెలియజేశారు. సంవత్సర కాలంలో కూటమిప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రతిపక్ష నాయకులపై దాడులు, అక్రమ కేసులు బనాయిం చడం తప్ప కూటమి



సమావేశంలో మాట్లాడుతున్న హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి

ప్రభుత్వం సాధించింది ఏమీ లేదన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ ను ప్రజలలోకి విరివిగా తీసుకెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఫీ నాయక్, తలుపుల ఉపసర్పంచ్ డీకే బాబు, సూర్యనారాయణ రెడ్డి, కులశేఖర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, కుర్లి శివారెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ఎర్రం రెడ్డి, ప్రభు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ

## చంద్రన్న అంటే మోసం జగన్ అంటే నమ్మకం



మక్బూల్ అహ్మద్ కు పూలమాలతో స్వాగతం పలుకుతున్న మొండెం రవి కుమార్ రెడ్డి.



బాబు సూరి టి మోసం గ్యారంటీ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు..

నల్లచెరువు జూలై 13. ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రం లోని వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మొండెం రవికుమార్ రెడ్డి అధ్యక్షతన, కదిరి నియోజకవర్గ ఇన్చార్జి మక్బూల్ బాషా ,వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యుల తో కలిసి రికాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో క్యుఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మక్బూల్ బాషా మాట్లాడుతూ 2024 ఎన్నికల మేనిఫెస్టో లో చంద్రబాబు ఇచ్చిన టువంటి హామీలను గుర్తు చేస్తూ ప్రజలను వంచిస్తున్న తీరును వివరిస్తూ పార్టీ రూపొందించిన బాబు షూరిటిమోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ స్కాన్ ను ప్రజలకు అవగాహన కల్పించాలని .చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్న తీరును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు మక్బుల్ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర రెడ్డి రాష్ట్ర ఆక్టివిటీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి , ఎంపీటీసీలు భాస్కర్ రెడ్డి నరసింహారెడ్డి నరసింహారెడ్డి, నాగభూషణ. సర్పంచ్ ఈసుప్, హైటెక్ రమణ, మహిళ అధ్యక్షురాలు గౌరమ్మ, మాజీ సర్పంచ్ అక్బర్, మైనారిటీ నాయకులు నజీర్, సోమిరెడ్డి.పోరెడ్డి. రమణారెడ్డి, వెంకటరెడ్డి, రఫీ. నల్లచెరువు మండలం ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# వైయస్సార్సిపి పార్టీ కార్యక్రమాలకు మేజర్ పంచాయతీ పంచరత్నమ్మకు ఆహ్వానం లేకుండా పార్టీ మీటింగులు

## సర్పంచ్ అయిన నాకు గుర్తింపు లేదని మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ పంచరత్తమ్మ ఆవేదన

నల్లచెరువు జూన్ 13 ప్రభాతవార్త.

నల్లచెరువు మండల కేంద్రంలోని ఆదివారం జరిగిన బాబుకు సూర్యుడి మోసం గ్యారెంటీ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పార్టీ మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ కు కార్యక్రమాలకు పిలవలేదని. ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎస్సీ సర్పంచు అయిన మేము మాకు చిన్న చూపు చూస్తున్నారని కార్యక్రమాలు సైతం మాకు సమాచారం ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలతోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దీంతోపాటు అదే విధంగా జడ్పిటిసి అంతమ్మ కు కూడా ఆహ్వానించలేదని ఎంపిటిసి లకు గాని ఏ ఒక్క పార్టీ మీటింగులకు కూడా పిలవలేదని మమ్మల్ని దూరం పెడుతున్నారని వారు పేర్కొన్నారు వైయస్సార్సి పి అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ మీటింగ్ లో మీటింగ్ లోను నా ఎస్సీ, నా ఎస్టి, నా అక్క చెల్లెమ్మ అంటూ ఉంటాడని కానీ ఇక్కడ మాత్రం పార్టీల్లో గెలుపొందిన మహిళలు మైన మేము ఏ ఒక్క కార్యక్రమానికి కూడా మాకు సమాచారం కూడా అందజేయకుండా మాకు అవమాన పరుస్తున్నారని వారు ఆరోపించారు. ఈ సమస్యపై పార్టీ అధిష్టానం వరకు వెళ్లి ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని సౌకర్యాలు

## డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలి: డి హెచ్ ఓ డాక్టర్ యల్లా రమేష్‌బాబు



బళ్లారి, జూలై 13 (ప్రభాతవార్త)

కర్ణాటక ప్రభుత్వం అన్ని ఆరోగ్య కేంద్రాలలో డెలివరీ తర్వాత పిల్లలను వెచ్చగా ఉంచడానికి అన్ని సౌకర్యాలతో కూడిన డెలివరీ గదులు, వేడి నీటి సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన వైద్యులు మరియు సిబ్బంది సేవలు మరియు బేబీ వార్మర్ వ్యవస్థను అందించింది. జిల్లా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ యల్లా రమేష్ బాబు ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం చేసుకోవాలని కోరారు.కంప్లి తాలూకాలోని శ్రీరామ్ రంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ,జీవితానికి జన్మనిచ్చే మాతృత్వంలో అత్యంత ముఖ్యమైన దశ అయిన ప్రసవం సురక్షితంగా ఉండేలా చూసుకోవడానికి, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో రక్త పరీక్షలు, రక్తపోటు, హెచ్ఐవి, డయాబెటిస్ మొదలైన వాటిని ఏర్పాటు చేశామన్నారు. గర్భిణీ స్త్రీలు వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవ సమయంలో ప్రమాదకరమైన పరిస్థితులను నివారించడానికి అవసర మైన చికిత్స తీసుకోవాలని కూడా ఆయన కోరారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని సౌకర్యాలు డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలి: డి హెచ్ ఓ డాక్టర్ యల్లా రమేష్‌బాబు

గర్భధారణ సమయంలో మధుమేహం గుర్తించడానికి, అల్పాహారానికి ముందు మధుమేహ పరీక్ష కోసం, ఈసీజీ యంత్ర వ్యవస్థ:.. గుండె సంబంధిత సమస్యలను గుర్తించడానికి ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు మరియు తాలూకా ఆసుపత్రులలో ఈసీజీ యంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెల్ కౌంటర్: తెల్ల రక్త కణాల సంఖ్య, ప్లేట్‌లెట్లు, రక్తంలో హెచ్ బి మరియు ఎఫ్ బి ఎస్, పి పి బి ఎస్, సి బి సి పరీక్షలను గుర్తించడానికి మరియు దానిని ఉత్తమంగా ఉపయోగించుకోవడానికి ప్రజలకు తెలియచెప్పేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం: న్యాయమూర్తి కె.జి. శాంతి

బళ్లారి, జూలై 12 (ప్రభాతవార్త):

జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. శనివారం బళ్లారి, విజయనగరం జిల్లాలతో సహా మొత్తం 31 కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది, ఇది ప్రజలు మరియు పార్టీలు పరస్పర మధ్యవర్తిత్వం మరియు కేసుల వేగవంతమైన పరిష్కారం ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుందని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ కె.జి. శాంతి అన్నారు.శనివారం నగరంలోని తాలూర్ రోడ్డులోని కొత్త జిల్లా కోర్టు సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ లోక్ అదాలత్ మధ్యవర్తిత్వంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక భారం మరియు సమయం వృధా కాకుండా ఉండటానికి సహాయపడుతుంది. మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారమైతే, కోర్టుకు చెల్లించిన రుసుము పూర్తిగా తిరిగి ఇవ్వబడుతుందని ఆమె అన్నారు.బళ్లారి జిల్లాలో మొత్తం 69,354 వివిధ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, వాటిలో 19784 కేసులు ఇప్పటికే చర్చించదగినవిగా గుర్తించబడ్డాయి మరియు 11931 కేసులు ఇప్పటికే చర్చించదగినవిగా గుర్తించబడ్డాయి. ఇందులో, సివిల్ సూట్లు అంటే భూము లకు సంబంధించిన వివాదాలు, ఇళ్ళు మరియు ప్లాట్లకు సంబంధించిన వివాదాలు, భూసేకరణ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, ధరల దరఖాస్తులు, లేబర్ కేసులు, ఇసుక అక్రమ రవాణా కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, వివాహ కేసులు మరియు చర్చించదగిన కేసులకు అర్హమైన క్రిమినల్ కేసులను చర్చించదగిన కేసులకు గుర్తించామని ఆమె వెల్లడించారు.

# దిమ్మగుడిలో 30 ఏళ్ల తరువాత మొహరం వేడుకలు

## - వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్న గ్రామస్తులు - గ్రామంలో పటిష్ట బందోబస్తు



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని దిమ్మగుడి గ్రామంలో గ్రామస్తులు 30 ఏళ్ల తరువాత మొహరం వేడుకలను అంగరంగవైభవంగా జరుపుకున్నారు. 1996 సంవత్సరంలో మొహరం సందర్భంగా జరిగిన అల్లర్ల వల్ల దిమ్మగుడి గ్రామంలో అప్పటినుండి మొహరం పండుగ జరుపలేదు. తిరిగి ఈ ఏడాది గ్రామంలో మొహరం వేడుకలు జరపాలని గ్రామ పెద్దలు నిర్ణయించి పోలీసులను సంప్రదించారు. తాడిపత్రి ఏఎస్పి దిమ్మగుడి గ్రామాన్ని సందర్శించి గ్రామసభ నిర్వహించారు.




బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

గత 10 రోజులు వివిధ సందర్భాల్లో సిఐ, ఎస్ఐలు పలుమార్లు అన్ని సామాజిక వర్గాల వారితో చర్చలు జరిపి గ్రామ కట్టుబాటు ప్రకారం ఎటువంటి గొడవలు లేకుండా జరుపుకోవాలని చెప్పడం జరిగింది. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామ పెద్దల ను బైండోవర్ చేయడం జరిగింది. పీర్ల చావిడిలోకి అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించారు. తాడిపత్రి ఏఎస్పి ఆధ్వర్యంలో ఎస్ఐ ఆంజనేయులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి గ్రామంలో చిన్న సరిగెత్తు, పెద్దసరిగెత్తు నిర్వహిచంగా ఆదివారం జలది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరేగింపులో ఎటువంటి అల్లర్లు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మొహరం వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో గ్రామ పెద్దలు సిఐ రామసుబ్బయ్య, ఎస్ఐ ఆంజనేయులును ఘనంగా సన్మానించారు.

# పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రానివ్వం - టిడిపి మహిళా కౌన్సిలర్లు



మాట్లాడుతున్న టిడిపి మహిళా కౌన్సిలర్లు

తాడిపత్రిటౌన్, జూలై 13 ప్రభాతవార్త

రీకాల్ మేనిఫెస్టో కార్యక్రమా నికి వైకాపా పిలుపునివ్వడంతో ఈనెల 15న తాడిపత్రి పట్టణం లో నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేయదల చారు. ఈ విషయం తెలుసు కున్న తెలుగుదేశం పార్టీ మహిళా కౌన్సిలర్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను తాడిపత్రిలోకి వస్తే అడ్డుకు ంటామన్నారు. ఆదివారం జె.సి నివాసంలో వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మహిళా కౌన్సిలర్ల పైన తెలుగుదేశం పార్టీ నాయకుల పైన కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించి ఊరిలో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లపాటు టిడిపి నాయకుడు ఎస్వి రవీంద్రారెడ్డిని కోర్టు ఆర్డర్ ఉన్నప్పటికీ పట్టణం లోకి రానివ్వకుండా ఇబ్బందులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కేతిరెడ్డి కుటుంబం తప్ప వైకాపా నాయకులు ఎవరు వచ్చినా మాకు అభ్యంతరం లేదని కేతిరెడ్డి కుటుంబ సభ్యులను మాత్రం రానివ్వమని అడ్డుకొని తీరుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తలారి అరుణ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ రేష్మపర్వీన్, కౌన్సిలర్లు జింక లక్ష్మీదేవి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో వెంగమనాయుడు వర్ధంతి



వెంగమనాయుడు చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూలై 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని రంగ య్యకాలనీలో నియోజ కవర్గం మండల సిపిఐ కార్యాల యంలో ఆదివారం కామ్రేడ్ వెంగమనా యుడు 28వ వర్ధంతిని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య మాట్లాడుతూ కామ్రేడ్ వెంగమ నాయుడు ఆయన పేద ప్రజలకు చేసిన సేవలు, తాను నమ్మిన సిద్ధాంతం కోసం నిత్యం నిజాయితీగా కమ్యూనిస్టు పార్టీ కోసం పని చేసిస్తూ తాడిపత్రిలో సిపిఐ కాలనీ, పోరాట కాలనీ, కమ్యూనిస్టు కొట్టాలులో ఎంతో మందికి ఇంటి స్థలాలు ఇప్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, నారాయణరెడ్డి, గోపాల్, ఎర్రప్ప, సాంబ, పెద్దన్న, మహిళా నాయకులు రామలక్ష్మమ్మ, మంగమ్మ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు నిరసన



నిరసన తెలుపుతున్న కార్మికులు

తాడిపత్రిటౌన్, జూలై 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో సిఐటి యు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికులు ఆదివారం నిరసన తెలిపారు. సమాన పనికి సమా నవేతనం ఇవ్వాలని చేపట్టిన నిరసన దీక్షకు సిపిఐ సమితి పట్ట ణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవియాదవ్ మాట్లాడుతూ ఇంజనీరి ంగ్ కార్మికులకు సమాన పనికి సమానవేతనం జిఒ నెంబర్ 36 ప్రకారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శులు, శ్రీరాములు, నాగేంద్ర, అబ్రహం, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

యల్లనూరు, జూలై 13 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమ వారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రాము తెలిపారు. ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.



తహశీల్దార్ రాము

# ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు పనులు వేగవంతం



ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అమడగూరు, జూలై 13 ప్రభాతవార్త

అమడుగూరులోని బస్టాండ్ కూడలి వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వర్గీయ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచు షబ్బీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆధ్వర్యంలో అమడగూరు మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఇండ్లూరి లచ్చి, తిరుపతయ్య, సానేవారిపల్లి రాజారెడ్డి, ఉంగరాల లక్ష్మీపతి, యూత్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకల్లో పాల్గొనన వర్ల శంకర్

అమడగూరు, జూలై 13 ప్రభాతవార్త

మండలంలోని పూలకుంట్లపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మొహరం వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలకు వుండాలని ఆయ న ఆకాంక్షించారు. ప్రజలు అందరు సుఖసంతోషాలతో మొహరం పండగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముజావరి శుభహన్, బషీర్, చాను, చంద్ర, అక్బర్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



వేడుకలో పాల్గొన్న దృశ్యం

అమడగూరు, జూలై 13 ప్రభాతవార్త

అమడకూరు మండలం గాజులపల్లి గ్రామ సమీపంలోని శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. చిక్‌బల్లాపురం జిల్లా బాగేపల్లి తాలూకా పాతపాల్యంకు చెందిన కెటి దత్తాత్రే య, ఎన్. సుప్రజ దత్తల కుమారుడు చి.అభినవ్ దత్త పుట్టిన రోజు సందర్భ ంగా అమ్మమ్మ ప్రమీల, తాతయ్య శాంతమూర్తి, మామ నీలకంఠలు అన్న దాన కార్యక్రమం నిర్వహించి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకు రాలు అరుణజ్యోతి కుటుంబసభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

06ATP13_06ATP13.qxd 13-07-2025 PM 11:19 Page 1



## సంక్షేమ పథకాలపై ప్రజలు హర్షం

- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న చంద్రబాబు నాయుడు.
- తెదేపా నాయకులను సన్మానించిన వృద్ధురాలు ఈడిగా లక్ష్మమ్మ.



తెదేపా నాయకులను సన్మానిస్తున్న ఈడిగ లక్ష్మమ్మ



చిరు వ్యాపారస్తుల దగ్గర సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తెదేపా నాయకులు.

**రొద్దం. జూన్ 13 ప్రభాత వార్త**

కూటమిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని ఆర్థికంగా ఎన్ని అడ్డంకులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల్లో నమ్మకాన్ని విశ్వాసాన్ని నింపామని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో లో తెదేపా నాయకుడు మాధవ నాయుడు తెలియజేశాడు ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రానికి మండల వ్యాప్తంగా కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు సుపరిపాలన తొలిగాడు కార్యక్రమం పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నుండి మసీదు వీధి చిన్నయ్య టీ స్టాల్ వైయస్సార్ సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ మీదుగా మెయిన్ రోడ్డు గుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర ఆర్థికంగా కష్టాల్లో ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏమాత్రం ఆలోచించకుండా ఇంట్లో ఎంతమంది ఉన్నారు ఎవరెవరికి ఏ ఏ పథకాలు అవుతున్నాయి అన్నది ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల పక్షాన నిలిచారని కొంతమంది పథకాలు అందడం లేదని చెప్పగా త్వరలోనే వచ్చే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఈడిగ లక్ష్మమ్మ అనే వృద్ధురాలు ప్రతి నెలలో ఒకటో తారీఖున అధికారులు ఇంటి వద్దకు వచ్చి నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని జీవితకాలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్తుపెట్టుకుంటానని తెదేపా నాయకులను శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నరహరి టైలర్ ఆంజనేయులు ఈ నరసింహులు రెడ్డివారి మంజునాథ్ ఐ టి డి పి రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి నీరుగంటి వీరాంజనేయులు అశ్వర్థ నారాయణ క్లస్టర్ ఇంచార్జ్ సిద్దన్న తిరుపాల్ నాయుడు డీలర్లు ఉమాశంకర్ ఆదిశేషు వి చంద్రశేఖర్ హనుమన్న రామకృష్ణ రుద్ర ప్రసాద్ సురేష్ దేవరాజు సన్నపయ్య కులయప్ప గోపాల్ హనుమంత రాయుడు లక్ష్మీపతి కనుమప్ప నరసింహమూర్తి మండల వ్యాప్తంగా కార్యకర్తలు నందమూరి అభిమానులు సర్పంచులు మాయి సర్పంచ్లు హాజీ ఎంపిటిసిలు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు భూత్ ఇన్చార్జిలు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం : న్యాయమూర్తి కె.జి. శాంతి



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

**బళ్లారి, జూలై 12 (ప్రభాతవార్త)**

జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. శనివారం బళ్లారి, విజయనగరం జిల్లాలతో సహా మొత్తం 31 కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడింది, ఇది ప్రజలు మరియు పార్టీలు పరస్పర మధ్యవర్తిత్వం మరియు కేసుల వేగవంతమైన పరిష్కారం ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తుందని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ కె.జి. శాంతి అన్నారు. శనివారం నగరంలోని తాలూర్ రోడ్డులోని కొత్త జిల్లా కోర్టు సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ లోక్ అదాలత్ మధ్యవర్తిత్వంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక భారం మరియు సమయం వృధా కాకుండా ఉండటానికి సహాయపడుతుంది. మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారమైతే, కోర్టుకు చెల్లించిన రుసుము పూర్తిగా తిరిగి ఇవ్వబడుతుందని ఆమె అన్నారు. బళ్లారి జిల్లాలో మొత్తం 69,354 వివిధ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, వాటిలో 19784 కేసులు ఇప్పటికే చర్చించదగినవిగా గుర్తించబడ్డాయి మరియు 11931 కేసులు ఇప్పటికే చర్చించదగినవిగా గుర్తించబడ్డాయి. ఇందులో, సివిల్ సూట్లు అంటే భూములకు సంబంధించిన వివాదాలు, ఇళ్ళు మరియు ప్లాట్లకు సంబంధించిన వివాదాలు, భూసేకరణ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, ధరల దరఖాస్తులు, లేబర్ కేసులు, ఇసుక అక్రమ రవాణా కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, వివాహ కేసులు మరియు చర్చించదగిన కేసులకు అర్హమైన క్రిమినల్ కేసులను చర్చించదగిన కేసులకు గుర్తించామని ఆమె వెల్లడించారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి తొలి ఏకాదశి వేడుకలు




స్వామివారి ఊరేగింపు దృశ్యం

**అమరాపురం జులై 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నందు ఆదివారం ఆషాడ మాసం తొలి ఏకాదశి వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ రజక నారాయణప్ప, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు రామచంద్రప్ప విశేష పూజలు జరిపించారు. స్వామివారి ఉత్సవమూర్తిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక కులస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పార్టీలకు అతీతంగా మాజీ ఎమ్మెల్యే లక్క చిన్నపరెడ్డి జయంతి వేడుకలు

- నివాళులర్పించిన తెదేపా వైసిపి నాయకులు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**కనేకల్లు జూలై,13 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రైతుల పాలిటి పెనిది కీర్తిశేషులు లక్క చిన్నపరెడ్డి 108వ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన ఉన్నటువంటి కీర్తిశేషులు లక్క చిన్నపరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయన చేసినటువంటి సేవలను మరువలేవమని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆనంద రాజులు చంద్రశేఖర్ గుప్త బీటీ రమేష్ చాందు భాష నాగభూషణం గోపాల్ ఎల్ఐసి నాగప్ప కృష్ణారెడ్డి అయోధ్య రామిరెడ్డి బ్యాంక్ రాజన్న గొర్ల సత్యనారాయణ రెడ్డి గ్రామ సర్పంచ్ సోమన్న పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మారేంపల్లె మారెన్న ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి చంద్రమోహన్ రెడ్డి తిక్కన శేషారెడ్డి రామకృష్ణారెడ్డి బ్యాంక్ దేవేంద్ర మంజునాథ్ గోపాల్ రెడ్డి షబ్బీర. నాగిరెడ్డి రామకృష్ణ తదితరులు చిన్నపరెడ్డి కనేకల్ మండలము బొమ్మనల్ మండలము విడపనకల్ మండలము అనేక మండలాలకు తుంగభద్ర నీటిని తేవడానికి ఈరోజు కనేకల్ శ్రీ చిక్నేశ్వర స్వామి చెరువును రైతులకు చాలామందికి ఉపయోగపడే కార్యక్రమాన్ని ఆయన కృషి చేసినారని అందరూ కొనియాడినారు ఇటువంటి మహానుభావులు వల్ల సాధ్యమైందని భగవంతుడు వారి కుటుంబాన్ని అష్టైశ్వర్యంతో సుఖసంతోషాలతో ఆరోగ్యంతో కాపాడాలని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు పూజలు చేయించి వారి కుటుంబానీ భగవంతుడు చల్లగా చూడాలని కోరుకున్నారు

## ఏపీ అభివృద్ధి తెదేపా లక్ష్యం

- క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు




సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తెదేప నాయకులు

**కనేకల్లు, జూలై 13 ప్రభాతవార్త**

మహిళ అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని కనేకల్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ అనందు రాజులు అన్నారు. తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా కనేకల్ 124 బూతులో పర్యటించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ అనంతరాజులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నాడు అన్నారు. తల్లికి వందనం లో భాగంగా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేసి మహిళల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన గంగలాపురం వంతెన పనులు అయితేనేమి ఎర్రగుంట వద్ద వంతెన పనులు అయితేనేమి నూతన బ్రిడ్జి పనులు ముమ్మురంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నోచోట్ల సిసి రోడ్లు నిర్మించామన్నారు అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ ముందుంది అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రాయదుర్గం మార్కెట్ యాడ్ సభ్యులు చాంద్ భాషా మేజర్ పంచాయతీ సభ్యులు నాగభూషణం ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు కందూరి చంద్రశేఖర గుప్తా చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ ఎల్ఐసి గోపాల్ రంగనాథ్ కోరి శేఖర్ గామేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బ్రహ్మ సముద్రం జులై 13 ప్రభాతవార్త**



పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం మండలపరిధి లోని గుండిగానిపల్లి, భైరవానితిప్ప బ్రహ్మ సముద్రం గ్రామాల యందు 15 వ తేదీ మంగళవారం స్తానిక శాసన సభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఇంటింటా తెలుగు దేశం కార్య క్రమంలో పాల్గొనూ చున్నారు కావున మండల పరిధిలోని తెలుగు దేశం పార్టీ నాయకులు. కార్య కర్తలు విరివిగా పాల్గొని కార్య క్రమం ను విజయ వంతం చేయాలని కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు పత్రికా ముఖంగా తెలియజేశారు

## పాము కాటుతో వ్యక్తి మృతి

**బ్రహ్మసముద్రం జులై 13 ప్రభాతవార్త**



మృతిచెందిన రామాంజనేయులు

బ్రహ్మసముద్రం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామము నందు కంబదూరు వెంకటేశులు తోట యందు పనిచేస్తున్నలేట్ మచేంద్రప్ప కుమారుడు రామాంజనేయులు వయస్సు 50. ఇంటియందు నిద్రపోతున్న సమయంలో కుడిచేతికి పాము కాటు వేయగా హుటా హుటిన కారు నందు కళ్యాణ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు అచట నుండి మెరుగైన వైద్యం కోసం అనంత పురం ప్రభుత్వ ఆసుపత్రి కి రెఫెర్ చేయడం జరిగింది అచ్చత చికిస్చ పొందుతూ ఈ రోజు ఉదయం 4 గంటల సమయంలో మృతి చెందడం జరిగిందని బ్రహ్మ సముద్రం ఎస్ ఐ నాగేంద్ర కుమార్ తెలియ చేశారు.

## కోటా శ్రీనివాసరావు మృతి సినీ రంగానికి తీరని లోటు

-పలువురి సంతాపం

**కళ్యాణదుర్గం, జూలై 13 ప్రభాతవార్త**

సినిమా నటుడుగా ఎంతో విలక్షణమైన నటనతో ఆకట్టుకుని అలరించిన కోటా శ్రీనివాసరావు మరణం సినీ రంగానికి తీరనిలోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక చల్ల కాంప్లెక్స్ లో వినియోగదారుల సంఘం అధ్యక్షులు కిషోర్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు ప్రసంగిస్తూ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోట శ్రీనివాసరావు సినీ రంగానికి సుదీర్ఘ సేవలు అందించాలని ఆయన ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మోనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్ట్ లింగప్రసాద్, జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, ఓబుళరాజు, బి ఎస్ ఎన్ ఎల్ నారాయణ, రోజ్లీ, లయన్స్ క్లబ్ మల్లికార్జున, వెటర్నరీ మల్లి, మెడికల్ సోము, స్ఫూర్తి నరసింహులు, ఉత్తమ వ్యాయామఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, బాబు, దొనతిమ్మ తదితరులు సంతాపం ప్రకటించారు. ప్రముఖ నటుడు కోటా శ్రీనివాసరావు (83) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన ఈ తెల్లవారుజామున 4 గంటలకు హైదరాబాద్లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కోటా శ్రీనివాసరావు దాదాపు 750కు పైగా సినిమాల్లో నటించారు. లెజెండరీ నటుడి మృతితో తెలుగు సినీ ఇండస్ట్రీలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**గుంతకల్లు, జూలై 13 ప్రభాతవార్త**

పట్టణంలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో 1999-20 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, నారాయణ స్వామి, సూర్యం, విశ్రాంత ఉపాధ్యాయులు మస్తానప్ప, వీరభద్రగౌడ్, రామాంజనేయులు, పిడి నాగరాజులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తిమ్మప్ప, వన్నూరప్ప, అశోక్, రాజు పాల్గొన్నారు.

## రెగ్యులర్ డిగ్రీ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రిన్సిపాల్ జి.లక్ష్మీనారాయణ

**గుంతకల్లు, జూలై 13 ప్రభాతవార్త**



జి.లక్ష్మీనారాయణ

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచిత రెగ్యులర్ డిగ్రీ విద్యను అందిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.లక్ష్మీనారాయణ ఆదివారం తెలిపారు. కళాశాలలో బిఏ, బికాం, బిఎస్సీ, బిబిఏ కోర్సులు అందుబాటులో వున్నాయన్నారు. విద్యార్థులకు ఉచిత వసతి, ఉచిత భోజన సౌకర్యం, ఉపాధి చూపిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9701263319 సంప్రదించాలని ఆయన తెలియచేశారు.

## గుత్తిలో రెండు చోట్ల చోరీ

- విలువైన సామాగ్రి అపహరణ

**గుత్తి, జూలై 13 ప్రభాతవార్త**



కంటైనర్‌లో సామాగ్రిని చోరీ చేసిన దృశ్యం

గుత్తి పట్టణంలోని అనంతపురం రోడ్డులోని వ్యవసాయ పొలంలో మోటర్ చోరికి గురైనట్లు బాధితుడు మాకం రంగనాథ్ ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతపురం రోడ్డులోని సర్వేనెంబర్ 352లో వ్యవసాయ పొలం సాగు చేసేందుకు బోరును ఏర్పాటు చేశారు. బోరులో వున్న మోటార్, పైపులు, వైర్లు పొలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌కు వేసిన తాళాలను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి అందులో వున్న ఎలక్ట్రిక్ సామాగ్రిని చోరీ చేశారు. దీంతో దాదాపు 90 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా పట్టణంలోని అనంతపురం రోడ్డులోని ఓ మెకానిక్ షాపులో గుర్తుతెలియని దుండగులు షాప్ తాళాలను పగలగొట్టి అందులో వున్న 25 వేలు విలువచేసే సామాగ్రిని అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అన్ని సౌకర్యాలు...

- డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలి
- డి హెచ్ ఓ డాక్టర్ యల్లా రమేష్‌బాబు..




**బళ్లారి, జూలై 13 (ప్రభాతవార్త)**

కర్ణాటక ప్రభుత్వం అన్ని ఆరోగ్య కేంద్రాలలో డెలివరీ తర్వాత పిల్లలను వెచ్చగా ఉంచడానికి అన్ని సౌకర్యాలతో కూడిన డెలివరీ గదులు, వేడి నీటి సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన వైద్యులు మరియు సిబ్బంది సేవలు మరియు బేబీ వార్మర్ వ్యవస్థను అందించింది. జిల్లా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం చేసుకోవాలని కోరారు. కంప్లి తాలూకాలోని శ్రీరామ్ రంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, జీవితానికి జన్మనిచ్చే మాతృత్వంలో అత్యంత ముఖ్యమైన దశ అయిన ప్రసవం సురక్షితంగా ఉండేలా చూసుకోవడానికి, జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలలో రక్త పరీక్షలు, రక్తపోటు, హెచ్‌ఐవి, డయాబెటిస్ మొదలైన వాటిని ఏర్పాటు చేశామన్నారు. గర్భిణీ స్త్రీలు వైద్యుల సలహా మేరకు పరీక్షలు చేయించుకోవాలని, ప్రసవ సమయంలో ప్రమాదకరమైన పరిస్థితులను నివారించడానికి అవసరమైన చికిత్స తీసుకోవాలని కూడా ఆయన కోరారు. గర్భధారణ సమయంలో మధుమేహం గుర్తించడానికి, అల్పాహారానికి ముందు మధుమేహ పరీక్ష కోసం, ఈసీజీ యంత్ర వ్యవస్థ:.. గుండె సంబంధిత సమస్యలను గుర్తించడానికి ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు మరియు తాలూకా ఆసుపత్రులలో ఈసీజీ యంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెల్ కౌంటర్: తెల్ల రక్త కణాల సంఖ్య, ప్లేట్‌లెట్లు, రక్తంలో హెచ్ బి మరియు ఎఫ్ బి ఎస్, పి పి బి ఎస్, సి బి సి పరీక్షలను గుర్తించడానికి మరియు దానిని ఉత్తమంగా ఉపయోగించుకోవడానికి ప్రజలకు తెలియచెప్పేందుకు ఏర్పాట్లు చేయబడ్డాయన్నారు.

## గురుకులాలు, సంక్షేమ వసతిగృహాల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలి

-హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు మెరుగుపర్చాలని హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అనేక గురుకులాలు, వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా గదులు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ప్రహరీ గదులు లేకపోవడంతో భద్రత అంతంతమాత్రంగానే ఉందన్నారు. వసతిగృహాల్లో ప్రత్యేకంగా డైనింగ్‌హాల్, శుద్ధనీటి వసతి, స్నానపు గదులు, మరుగుదొడ్లులేక ఇబ్బందులు తప్పడంలేదన్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో మెనూ ప్రకారం భోజనం అందించడంలేదని వాపోయారు. ఖాళీగా ఉన్న వసతిగృహాల సంక్షేమ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## అట్టహాసంగా లయన్స్‌క్లబ్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

- అధ్యక్షులుగా బి.లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా కె.వేదమూర్తి, కోశాధికారిగా డాక్టర్ హర్షవర్ధన్
- ముఖ్య అతిథిగా హాజరైన క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం.విరుపాక్షరెడ్డి




బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

ఉరవకొండ లయన్స్‌క్లబ్ నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ, యోగా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా బి.లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా కె.వేదమూర్తి, కోశాధికారిగా డాక్టర్ హర్షవర్ధన్‌చే ముఖ్య అతిథిగా హాజరైన క్లబ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్1 ఎం.విరుపాక్షిరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పీఎస్‌టీలను క్లబ్ సభ్యులు, సన్నిహితులు షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన పీఎస్‌టీలు మాట్లాడుతూ అందరి సహకారంతో క్లబ్ ఆధ్వర్యంలో ఉరవకొండ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు యేళ్ళ ప్రభాకర్‌నాయుడు, టి.గణేష్‌బాబు, ఎం.సి.జయకృష్ణ, రెడ్డిమాసి సత్యనారాయణ, ఎం.సి.నాగభూషణ, కొమ్మసాని బాలచంద్ర, పి.నూర్‌మహమ్మద్, జి.కె.శ్రీధర్, ప్యాపిలి జయప్రకాష్, సి.నాగేశ్వరరావు, ఎం.విశ్వనాథ్, ఎం.వెంకటేశులు, ఎస్.కృష్ణమోహన్, శ్రీధర్‌రెడ్డి, టెక్కే నజీర్‌సాబ్, ఇ.శ్రీరాములు, హెచ్.జాబీర్, రుషీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసాకు సన్మానం

-ఢిల్లీలో జరిగిన శిక్షణలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు సాధించినందుకు అభినందనలు



సర్పంచ్ మోనాలిసా దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఆదివారం వజ్రకరూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మోనాలిసాను ఘనంగా సన్మానించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ మోనాలిసా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకొని అక్కడ బెస్ట్ ఫెర్ఫార్మెన్స్ అవార్డును సాధించినందుకుగాను సీఎస్ఐ చర్చిలో జెడ్పీటీసీ సభ్యురాలు ఏ.సి.పార్వతమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మోనాలిసా దంపతులను ఫాస్టర్ ప్రమీల జోసఫ్, సంఘం పెద్దలు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘం సభ్యులు ఎం.భాస్కర్‌బాబు, సాకే భాస్కర్, ఎం.ఎన్.షాహీన్, లాల్ ప్రసాద్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మోహర్రం పండుల వేడుకలు

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**



కొలువైన చిన్న లాలుస్వామి పీర్లు

ఉరవకొండ మండలంలో చిన్న మోహర్రం పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతునా న్నయి. ఈనెల 6వ తేదీన పెద్ద మోహర్రం పండుగ ముగియగా 7వ తేదీ నుండి చిన్న మోహర్రం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం పీర్ల చావిళ్లలో పీర్ల దేవుళ్లను కొలువుదీర్చారు. సోమవారం పెద్ద సరిగెత్తు జరుగనుండగా మంగళవారం తెల్లవారుజామున పీర్లు అగ్నిగుండ ప్రవేశం జరుగనుంది. అదేరోజు సాయంత్రం ఊరేగింపులుగా పీర్లను జలధికు తరలించనున్నారు. కాగా పెద్ద సరిగెత్తు రోజు భక్తులు భారీ ఊరేగింపులుగా పీర్లకు పానకాలు సమర్పించి, బెల్లం, చక్కెర తులాభారాలు ఇచ్చి మొక్కులు తీర్చుకోనున్నారు. కాగా పట్టణంలోని 4వ వార్డులోని లాలుస్వామి పీర్ల చావిడి భక్తులతో కిటకిటలాడుతోంది. చిన్న లాలుస్వామి పీర్లను దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లిస్తున్నారు.

## పెన్నహోబిలంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పెన్నహోబిలంలోని ఉగ్ర నరసింహుని విగ్రహం వద్ద పూర్వ విద్యార్థులు

**ఉరవకొండ, జూలై 13 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని ఎస్కే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 199091లో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. 34 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ పెన్నహోబిలం చేరుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని, ఆత్మీయంగా కౌగిలించుకొని చదువుకున్న రోజుల్లోని మిత్రులతో కాలేజీ రోజులను గుర్తు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఎక్కడెక్కడ ఏ ఏ వృత్తులు, వ్యాపారాల్లో స్థిరపడ్డారో కుటుంబ వివరాలను ఒకరినొకరు తెలుసుకున్నారు. అంతకు ముందు ఆలయానికి చేరుకుని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న అనంతరం లక్ష్మమ్మ ఆలయం పక్కన చెట్ల కింద విశాలమైన ప్రదేశంలో సమావేశమై ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడిపారు. అక్కడే విందు భోజనాన్ని ఆరగించి సాయంత్రం అక్కడి నుంచి తిరుగుపయమయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల మాట్లాడుతూ దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత మిత్రులందరం ఒకచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మరో మారు ఉరవకొండలో పెద్ద ఎత్తున సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.

## వర్షాలు కురవాలని కప్పలమ్మకు పూజలు

**గుత్తి, జూలై 13 ప్రభాతవార్త**

వర్షాలు కురవాలని మండలంలోని టి.కొత్తపల్లి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం కప్పలమ్మకు ఘనంగా పూజలను నిర్వహించారు. ముందుగా కప్పలను ఊయలలో వుంచి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కప్పలకు పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని వారు పూజించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

